కొనసాగుతున్న రిలే దీక్షలు

తలకొండపల్లి, జూలై 12(ఆంధ్రజ్యోతి): తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 252వ రోజుకు చేరాయి. జేఏసీ నాయకులు, యువకులు, వివిధ పార్టీల నాయకులు, మెదక్‌పల్లి, వెంకట్రావ్‌పేట, బొమ్మరాశిపల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. మండల కేంద్రం ఏర్పాటు కోసం పోరాటం ఆపేది లేదని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని జేఏసీ నాయకులు ప్రకటించారు. కొత్తగా ఏర్పాటు చేసే 11 మండలాల జాబితాలో గట్టిప్పలపల్లిని చేర్చాలని డిమాండ్ చేశారు.

పట్టా చేతికొచ్చిందోచ్..

సంబురంగా నల్సార్ స్నాతకోత్సవం



మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీలో 22వ స్నాతకోత్సవం సంబరంగా జరిగింది. శనివారం న్యాయ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియం హాల్‌లో హైకోర్టు జడ్జి సుజోయ్ పాల్ అధ్యక్షతన, యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు ఆధ్వర్యంలో కాన్వొకేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఆనందోత్సాహాల మధ్య 462 మంది విద్యార్థులు పట్టాలనందుకున్నారు.

శామీర్‌పేట,
జూలై 12 (ఆంధ్రజ్యోతి)

సొంత డబ్బుతో గుంతల పూడ్చివేత



యాచారం, జూలై 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మేడిపల్లి నుంచి కడ్తాల్ మండలం పల్లెచెల్కతండా మధ్య ఉన్న రోడ్డుపై భారీగా గుంతలు ఏర్పడి వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో మేడిపల్లి, పల్లెచెల్కతండాకు చెందిన కొందరు యువకులు, పీఆర్‌జీ డాక్టర్ రవీందర్‌గుప్తా సొంత డబ్బును వెచ్చించి రోడ్డుపై ఉన్న గుంతల్లో మట్టిపోయించి పూడ్చివేయించారు. రీబీటీ చేయకపోవడంతో రోడ్డంతా పాడైందని, మరమ్మతులు చేయించాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మోతీలాల్‌నాయక్, సిందం కృష్ణ, బోడకృష్ణ, సీతారాంనాయక్ తదితరులున్నారు.



వాడుతున్న మొలకలు

7

వర్షాల్లేక నిలిచిన ఎదుగుదల
వానల కోసం ఎదురుచూపు
ఆందోళనలో రైతన్నలు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కష్టాలు తప్పడం లేదు. స్థానికంగా ఉన్న వాగుల్లో లభించక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక బజారు నుంచి తెచ్చుకోవడం దూర భారం కావడంతో పాటు ఖర్చు కూడా తడిసి మోపెడవుతోంది. విధిలేక స్థానిక వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించి వారు ఇసుక కృత్రిమ కొరతను సృష్టిస్తూ అధిక ధరకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం అందించే సాయం సగం ఇసుక కొనుగోలుకే సరిపోతుందని, మిగితా నిర్మాణ పనులకు అప్పు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని ఇందిరమ్మ ఇంటి నిర్మాణదారులు వాపోతున్నారు.



చౌదరిగూడ మండలంలో డస్ట్‌తో బేస్‌మెంట్ నిర్మాణం

'ఇందిరమ్మ'కు ఇసుక కష్టాలు!

ప్రభుత్వమే అందించాలి



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక కొరత ఇబ్బందిగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు ఎనిమిది ట్రాక్టర్ల ఇసుక తరలింపునకు అనుమతులు ఇస్తున్నా స్థానికంగా ఉన్న వాగుల్లో దొరకడం లేదు. ఇసుక లభించక ఇంటి నిర్మాణ పనులకు ఆటంకం కలుగుతుంది. చేసేదేమీ లేక టన్ను రూ.1500 నుంచి రూ.1800 వరకు కాళేశ్వరం, బయటి ప్రాంతాల నుంచి ఇసుక కొనుగోలు చేస్తున్నాం. ప్రభుత్వం మాకు సమీప ప్రాంతాల్లో ఇసుక డంపులు ఏర్పాటు చేసి తక్కువ ధరకు అందించాలి. గతంలో ట్రాక్టర్ ఇసుక రూ.4 వేలకు లభించేది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మొదలు కాగానే రూ. 6 వేలకు పెంచారు.

ఈర్లపల్లి యాదమ్మ,
ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు, ఆమనగల్లు

పర్మిట్లు ఇచ్చినా వాగుల్లో లభించని ఇసుక

- ఆదిభట్ల, అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఇసుక బజార్లు
- గ్రామీణులకు తడిసి మోపెడవుతున్న రవాణా ఖర్చు
- స్థానికంగానే అధిక ధరకు కొనుగోలు
- అదను చూసి రేటు పెంచేసిన వ్యాపారులు
- ఖర్చు భరించలేక నిర్మాణానికి డస్ట్ వినియోగం

6



నందిగామలో ఇందిరమ్మ ఇల్లు

రంగారెడ్డి అర్బన్, జూలై 12 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక కష్టాలు మొదలయ్యాయి. ఇసుక కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత పథకం ఆశించిన మేర ఫలితాలు ఇవ్వడం లేదు. వాగులు వంకల్లో ఇసుక లభించడం లేదు. ఒకవేళ దొరికినా అది నాణ్యతగా ఉండటం లేదు. వాగు ఇసుకలో మట్టి ఎక్కువగా కలుస్తుండటంతో లబ్ధిదారులు దానిని తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తెచ్చుకునేందుకు లబ్ధిదారులకు పర్మిట్లు ఇస్తున్నా ప్రయోజనం లేకుండా పోతుంది. కొన్ని ప్రాంతాల్లో

మిగతా 8వ పేజీలో...



ఎన్కేపల్లి రైతులకు మద్దతుగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆందోళన

గోశాలను ఇక్కడ నిర్మించొద్దు

- ఇతర ప్రాంతానికి తరలించాలి
- ఈ విషయంపై సీఎంకు విన్నవిస్తాం
- ఎన్కేపల్లి రైతులకు అండగా ఉంటాం

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మొయినాబాద్ రూరల్, జూలై12(ఆంధ్యజ్యోతి): జిల్లాలో అనేక ప్రభుత్వ స్థలాలున్నాయని, అక్కడికి గోశాలను తరలించాలని.. ఎన్కేపల్లిలో రైతులు సాగు చేసుకుంటున్న భూమిలో నిర్మించడం సరికాదని చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ త్వరలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవిస్తామని పేర్కొన్నారు. శనివారం ఎన్కేపల్లిలోని గోశాల నిర్మించే స్థలాన్ని పరిశీలించి, రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్కేపల్లి భూ బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, సీనియర్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మోర నర్సింహ్మారెడ్డి, ప్రభాకర్ యాదవ్, రైతులు సికిందర్, దప్పు రమేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

జిల్లా కమిటీ ఎన్నిక

- రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షురాలిగా అనురాధ
- ప్రధాన కార్యదర్శిగా రాఘవేంద్రాచారి



అనురాధ



రాఘవేంద్రాచారి

షాద్‌నగర్ అర్బన్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అడ్‌హక్ కమిటీ అధ్యక్షురాలిగా పి.అనురాధ, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ దార్ల రాఘవేంద్రాచారిలను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సి. జగదీశ్, ఎం.శంకర్‌లు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో సంస్థను బలోపేతం చేస్తూ, పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా కమిటీకి ఎంపిక చేయడంపై అనురాధ, రాఘవేంద్రాచారి రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



సభలో నినదిస్తున్న కవిత

హామీల అమలుకు కొట్లాడాల్సిందే!

మహాలక్ష్మి పథకం కింద కాకునూరు గ్రామ మహిళలకే రూ.5కోట్ల అప్పు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలి
- జాగ్రుతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

షాద్‌నగర్/కేశంపేట12 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయహస్తం మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, అభయహస్తంలోని మహాలక్ష్మి పథకం కింద ఒక్క కాకునూరు గ్రామంలోనే 1100 మంది మహిళలకు బాకీపడ్డ రూ.5కోట్లను వెంటనే అందజేయాలని తెలంగాణ జాగ్రుతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మహిళలందరికీ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని కోరుతూ శనివారం కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో పోస్టుకార్డుల ఉద్యమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి కార్డులు పోస్టు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేస్తే.. ప్రస్తుత రేవంత్ సర్కార్ తిరిగి వలసల జిల్లాగా మిగతా 8వ పేజీలో...



పోస్టుబాక్స్‌లో కార్డు వేస్తున్న కవిత

సీజేను కలిసిన ఎంపీ మల్లురవి



సీజే బీఆర్ గవాయ్‌తో ఎంపీ మల్లురవి

ఆమనగల్లు, జూలై 12 (ఆంధ్రజ్యోతి): భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌ను శనివారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ గవాయ్‌ను కలిసి అశోక స్తంభంతో పాటు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫొటో ఉన్న మెమొంటోను బహూకరించారు.




Sunday Special

గ్లామరస్.. గ్లాంప్ ఇన్ వ్యాలీ!

పర్యాటకులను ఆకట్టుకుంటున్న గుడారాలు

- వీకెండ్స్‌లో సేద తీరుతున్న సెలబ్రిటీలు
- పూడూరు మండలం తిర్మలాపూర్‌లో ఏర్పాటు
- దేశంలోనే ఇది రెండోది





పూడూరు, జూలై 12 (ఆంధ్రజ్యోతి): దట్టమైన అడవి, ఎత్తైన కొండలు, కనుచూపు మేరలో పచ్చని చెట్లు.. ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన అందమైన గ్లాంప్ ఇన్ వ్యాలీ(అందమైన గుడారాలు) పర్యాటకులను ఆకర్షిస్తోంది. తెలంగాణ ఊటీగా ప్రసిద్ధి చెందిన వికారాబాద్ జిల్లా అనంతగిరి అటవీ ప్రాంతానికి సమీపంలోని పూడూరు మండలం తిర్మలాపూర్‌లో దీన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌కు 60 కిలో మీటర్లు, గంట ప్రయాణంతో చేరుకునేలా ఉన్న

మిగతా 7వ పేజీలో...

కాలువలు, చెరువులను కబ్జా చేస్తే సహించం



రాచకాల్వను పరిశీలిస్తున్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు తదితరులు

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు

ఆదిభట్ల, జూలై 12(ఆంధ్రజ్యోతి): కాలువలు, చెరువులను కబ్జా చేస్తే సహించేది లేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అన్నారు. శనివారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'కబ్జా కోరల్లో కాలువలు' కథనానికి ఆయన స్పందించారు. టీడీపీ నాయకులతో కలిసి రాచకాల్వను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో భూములు ధరలకు రెక్కలు రావడంతో రియల్టర్లు ఇష్టానుసారంగా కాలువలు, చెరువులను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం నుంచి ఇబ్రహీంపట్నం వరకు ప్రవహిస్తున్న పిరంగి కాలువ ఆక్రమించడం వలన చెరువులకు రావాల్సిన నీరు రావడం లేదన్నారు. పిరంగి కాల్వల పునరుద్ధరణకు 2004లో రూ.12 కోట్ల నిధులు కేటాయించినా మరమ్మతులకు నోచుకోక అడుగడుగునా ఆక్రమణకు గురవుతున్నాయన్నారు. ఇరిగేషన్ అధికారులతో రియల్టర్లు కుమ్మక్కవడంతో రాచకాల్వ కబ్జాకు గురవుతుందన్నారు. అధికారులు క్షేత్రంస్థాయిలో పరిశీలించి కాల్వలను, చెరువులను కాపాడాలన్నారు. లేదంటే టీడీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపల్ అధ్యక్షుడు మెట్టు దామోదర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, శేఖర్, ఆంజనేయులు, జంగయ్య, సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

కో-లివింగ్ హాస్టళ్లపై చర్యలు తీసుకోండి



ఏసీపీ రాజుకు ఫిర్యాదు చేస్తున్న బీజేవైఎం నాయకులు

ఇబ్రహీంపట్నం, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కో-లివింగ్ (ఆడ, మగ ఒకే హాస్టల్‌లో ఉండడం) హాస్టల్స్‌ను వెంటనే మూయించి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజుకు బీజేవైఎం నాయకులు ఫిర్యాదు చేశారు. కో-లివింగ్ హాస్టల్స్ పేరున కొందరు అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నారని, ఇది సమాజానికి మంచి సంప్రదాయం కాదని రవీందర్‌రెడ్డి అన్నారు. అలాగే ఈ హాస్టళ్లతో చుట్టుపక్కల జనం ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి హాస్టళ్లతో యువత చెడు దారి పట్టే అవకాశాలున్నాయని అన్నారు. ఏసీపీని కలిసిన వారిలో బీజేపీ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు మహేందర్, మండల అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, రాఘవేందర్, వినయ్, బీరప్ప, విజయ్, శశిధర్‌రెడ్డి, సందీప్ ఉన్నారు.

చిత్ర కళాకారుడికి ప్రశంసా పత్రం



సున్నపు అశోక్

దౌల్తాబాద్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): గురు పౌర్ణమి సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా ఢిల్లీకి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ పలువురికి ప్రశంసా పత్రాలను అందజేసింది. దౌల్తాబాద్ మండలం యాంకి గ్రామానికి చెందిన చిత్రకారుడు డాక్టర్ సున్నపు అశోక్‌కు భారతీయ రాష్ట్రీయ వికాస్ పరిషత్ సంస్థ, అఖిల భారత సామాజిక సామరస్య ఫౌండేషన్ సత్కరించారు. సామాజిక న్యాయానికి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి గౌరవం, నరేంద్ర మోదీ జాతీయ ఐక్యత ప్రశంసా పత్రాలు అందించారు. ప్రశంసా పత్రాలను ఆన్‌లైన్ ద్వారా అందించినట్లు అశోక్ తెలిపారు. ఆయనను గ్రామస్తులు, కవులు, కళాకారులు అభినందించారు.

జైపాల్‌వి అసత్య ఆరోపణలు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి,జూలై12(ఆంధ్రజ్యోతి):కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిని, కాంగ్రెస్ ప్రజారంజక పాలనను ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజల్లో ప్రచారానికి పాకులాడుతున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రజలు ఓడించినా ఆయనలో మార్పు రాలేదన్నారు. గట్టిప్పలపల్లిలో శనివారం మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రేణురెడ్డి, డేవిడ్‌లు మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గట్టిప్పలపల్లిని మండలంగా ఎందుకు చేయలేదని జైపాల్‌ను ప్రశ్నించారు. అధికారం పోయాక గట్టిప్పలపల్లి గుర్తొచ్చిందా? అని ఎద్దేవా చేశారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ముగ్గురు మంత్రులొస్తే ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులతో కలిసి కుట్ర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామానికి సబ్‌స్టేషన్‌ను అప్పటి ఎమ్మెల్యే, దివంగత ఎడ్మ కిష్టారెడ్డి, హాస్టల్‌ను మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, ఆస్పత్రిని మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డిలు మంజూరు చేశారని గుర్తుచేశారు. ఎమ్మెల్యేగా జైపాల్ తమ గ్రామానికి ఏమీ చేయలేదన్నారు. కార్యక్రమంలో శివకుమార్‌గౌడ్, హరికిషన్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, అంజయ్య, చంద్రమౌళి, మశ్చేందర్, శంకర్, శ్రీను, రాములు, రాహుల్, రమేశ్, పవన్‌వాల్మీకి, రామచంద్రి, వెంకట్‌రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

ధారూరులో జాంబవ మహరాజ్ జయంతి

ధారూరు,జూలై12(ఆంధ్రజ్యోతి): ధారూరులోని అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం ఆది జాంబవ మహరాజ్ జయంతిని మాదిగ జాగృతి సంఘం అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింహులు, వెంకటేశ్, అంజి, లక్ష్మణ్, ఆనంద్, అనిల్, రాజు, మహేష్ పాల్గొన్నారు.

కొత్తగూడలో భక్తిశ్రద్ధలతో... నటరాజ సాంబ వివాహ హోమం

శంకర్‌పల్లి, జులై 12(ఆంధ్రజ్యోతి): కొత్తగూడలోని శ్రీ పాతాళ త్రికోణ మహాసుందరి శక్తిపీఠంలో శనివారం నటరాజ సాంబ వివాహ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 6గంటలకు పూజారి అమిత్ పంతులు ఆధ్వర్యంలో నటరాజసాంబ స్వామివారి వివాహ హోమం, సాయంత్రం అఖండ కారిక హోమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నటరాజ సాంబ వివాహ హోమంతో ఆయుః సిద్ధి, కమల యోగాలు కలుగుతాయని, అఖండ కారిక హోమంతో రాజయోగం, బుద్ధి, సిద్ధిస్తా యని పూజారి అమిత్ పంతులు వివరించా రు. 9 రోజులు ఉదయం, సాయంత్రం నిర్వహించే పూజల్లో భక్తులు భారీగా పాల్గొనాలని ధర్మాధికారి మాధవరెడ్డి కోరారు.



శక్తిపీఠంలో నటరాజ సాంబ వివాహ హోమం నిర్వహిస్తున్న భక్తులు



నటరాజ సాంబ విగ్రహానికి పూజలు

స్థానిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్‌దే విజయం



క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతున్న డా.పర్ణికారెడ్డి, పక్కన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, జూలై 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీనే విజయం సాధిస్తుందని చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, నారాయణపేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి క్యాంప్ కార్యాలయంలో తాండూరు నియోజకవర్గ ముఖ్య నాయకులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పార్టీ పదవుల కోసం అభ్యర్థుల నుంచి వచ్చిన దరఖాస్తులను నాలుగు దశల్లో పరిశీలిస్తామని తెలిపారు. ఏ నాయకుడి పైరవీతోనో పదవులు రావని, క్షేత్రస్థాయిలో పనిచేసిన వారికే పార్టీ పదవులు, ఎన్నికల్లో పోటీకి టికెట్లు వరిస్తాయని తెలిపారు. దరఖాస్తులు పరిశీలించిన తర్వాత మొదటి ముగ్గురికి అధిష్ఠానం నుంచి పిలుపువస్తుందని చెప్పారు. పార్టీ అభ్యర్థుల గెలుపునకుఅందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు. ఈ నెల 15వ తేదీ నాటికి కమిటీల నియామకాలు పూర్తి చేస్తామన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆశావహుల దరఖాస్తులను పూర్తి పారదర్శకంగా పరిశీలించి ఎంపిక చేస్తామని చెప్పారు. గతంలో పార్టీ పదవులను హైదరాబాద్‌లో కూర్చొని ప్రకటించేవారని, ఇప్పుడు ఆ పద్ధతి మారిందని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత తనదేనని చెప్పారు. సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, ఉమ్మడి జిల్లా డీసీసీ వైస్‌చైర్మన్ రవిగౌడ్, నాయకులు సంపత్‌కుమార్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు హబీబ్ లాల పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ రోజుకో మాట




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, పాల్గొన్న నాయకులు

వికారాబాద్, జూలై 12(ఆంధ్రజ్యోతి): బీసీల రిజర్వేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకో మాట మాట్లాడుతోందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ విమర్శించారు. శనివారం వికారాబాద్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో నాయకలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బీసీ అంటూ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో సభపెట్టి అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో బీసీ రేషర్వేషన్లు పూర్తి చేస్తామని చెప్పి 18 నుంచి 20 నెలలు గడుస్తున్నా ఆ హామీ అమలు చేయలేదన్నారు. బిల్లు ద్వారా రిజర్వేషన్లు ఇస్తామని ఒకసారి, పార్టీ పరంగానే అమలు చేస్తామని మరొకసారి చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని అన్నారు. అసెంబ్లీలో బిల్లు పాసైనా చట్టబద్ధత పొందాలంటే గవర్నర్, రాష్ట్రపతిల ఆమోదం తప్పనిసరి అన్నారు. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదనే నిబంధన ఉన్నా తమిళనాడులో 69శాతం రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని ప్రస్తావించారు. 9వ షెడ్యూల్‌లో చేర్చడంతో ఇది సాధ్యమైందన్నారు. బిల్లు చట్టబద్ధతకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని స్పష్టం చేశారు. మహారాష్ట్ర, బిహార్, కేరళ రాష్ట్రాల్లో ఆర్డినెన్స్‌లు ఫలించని సందర్భాలను ఆనంద్ ఉదహరించారు. కేంద్రం ఆమోదంతోనే రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వస్తాయన్నారు. బీసీ సబ్‌ప్లాన్ లేదని విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను గాలికొదిలేశారని అన్నారు. సమావేశంలో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గోపాల్, మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

'విద్యార్థిని చితకబాదిన హెడ్ మాస్టర్‌పై చర్యలు తీసుకోవాలి'

షాబాద్, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఆదర్శంగా ఉండి విద్యాబుద్ధులు నేర్పాల్సిన ప్రధానోపాధ్యాయుడు విద్యార్థిని బూటు కాలితో తన్ని, కొట్టిన సంఘటన షాబాద్‌లో చోటుచేసుకుంది. షాబాద్‌కు చెందిన రాకేశ్ బాలుర పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. శుక్రవారం తోటి విద్యార్థి స్కూల్ బ్యాగ్‌ను రాకేశ్ వెనక బెంచీలో పెట్టాడని గొడవపడ్డారు. రాకేశ్‌పై తోటి విద్యార్థి హెచ్‌ఎంకు ఫిర్యాదు చేశాడు. దీంతో హెచ్‌ఎం గోవింద్ రాకేశ్‌ను చితకబాదగా కింద పడిపోయాడు. కిందపడ్డ బాలుడిని బూటుకాలితో తన్ని వాంతులొచ్చేలా కొట్టాడు. ఈ విషయం తెలుసుకున్న పీడీఎస్‌యూ నాయకులు పాఠశాలకు చేరుకొని హెచ్‌ఎంను ప్రశ్నించగా.. "నా స్కూల్.. నా ఇష్టం. నువ్వెవరు అడగడానికి? ఏం చేసుకుంటావో చేస్కో పో." అని అన్నాడని విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. ఈ హెచ్‌ఎం ఆగడాలపై తల్లిదండ్రులు ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేశారని, వారు పట్టించుకోవడంలేదన్నారు. షాబాద్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులను సైతం బూతులు తిడతాడని ఆరోపించాడు. కలెక్టర్, డీఈవో ఈ సంఘటనపై విచారణ చేయించి గోవిందుపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు.

19 నుంచి కొడంగల్ వేంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు



కొడంగల్, జూలై 12(ఆంధ్రజ్యోతి): పేదల తిరుమలగా పేరొందిన కొడంగల్‌లోని మహాలక్ష్మీవేంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలను రెండేళ్లకోసారి తిరుమల తరహాలోనే నిర్వహిస్తారు. ఈ నెల 19 నంచి పవిత్రోత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఆలయ ధర్మకర్తలు శనివారం తెలిపారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. టీటీడీ అర్చకులతో పాటు ఆలయ అర్చకులు పాల్గొని ఉత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. పవిత్రోత్సవాలు 22న ముగుస్తాయని తెలిపారు.

ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత



మెటీరియల్‌తో మహేశ్

తలకొండపల్లి, జూలై 12(ఆంధ్రజ్యోతి): రామకృష్ణాపురానికి చెందిన మహేశ్ ఇంటి నిర్మాణానికి మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చేయూతనిచ్చారు. తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మాణ మెటీరియల్‌ను సమకూర్చగా శనివారం ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు, నాయకులు ఇమ్రాన్, శ్రీనివాస్‌గౌడ్, యలమందరెడ్డి, యాదయ్య, మహేశ్, ప్రమోద్, జంగయ్య, రామచంద్రయ్య, విజయ్ పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాలు ప్రొసీడింగ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్

50లక్షలతో మొగిలిగిద్దలో కమ్యూనిటీ హాల్

షాద్‌నగర్ అర్బన్, జూలై 12(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ మేరకు ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్దలో రూ.50 లక్షలతో మైనారిటీ కమ్యూనిటీ హాలును నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ నుంచి మంజూరైన 50లక్షల ప్రొసీడింగ్‌ను శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకులకు అందజేశారు. దీంతో మైనారిటీలు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ బాబర్‌ఖాన్, జి.బాల్‌రాజ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, విజయ్‌కుమార్, రవూఫ్ పాషా, లతీఫ్, ఖలీల్, షబ్బీర్ పాల్గొన్నారు.



పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో హనుమాన్ పల్లకీసేవ

షాద్‌నగర్ అర్బన్, జూలై 12(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ మున్సిపాలిటీలోని చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం స్వామి వారి పల్లకీసేవను నిర్వహించారు. భజన పాటలు పాడుతూ ఆలయం చుట్టూ పల్లకీసేవను కొనసాగించారు. అనంతరం పూజారి రఘుపతి రావు తీర్థప్రసాదం పంచారు. ఆలయంలో భజన కోసం ఈశ్వర్‌కాలనీకి చెందిన అనుమారి వేణుగోపాల్ మేళతాళాలను బహూకరించారు. కార్యక్రమంలో అలయ అభివృద్ధి కమిటీ కన్వీనర్ పి.శ్రీశైలంగౌడ్, జి.వసంత రావు, ఎల్.రఘుగౌడ్, జి.రమేష్, జి.శ్రీనివాస్, ప్రవీణ్‌యాదవ్, ఎస్.నర్సింహులు, కిషన్‌నాయక్, రాఘవేందర్, నారాయణ, బి.కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, బచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో యాట నర్సింహ, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, విజితారెడ్డి

దైవ కార్యక్రమాలతో సమాజ శాంతి

కడ్తాల్, జూలై 12(ఆంధ్రజ్యోతి): దైవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ శాంతి స్థాపనకు దోహదం చేస్తాయని పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్, మాజీ జెడ్పీటీసీ విజితారెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహులు అన్నారు. అన్మాస్‌పల్లిలోని వీరాంజనేయస్వామి ఆలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. కొర్పోలు నవీన్‌కుమార్ రెడ్డి-శ్వేత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి నాయకులు హాజరయ్యారు. ఆలయాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు తోడ్పాటునందించాలన్నారు. అన్మాస్‌పల్లి ఆలయం ప్రశాంతతకు నిలయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీజీఆర్ అధ్యక్షురాలు లీలాలక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యానాయక్, బాల్‌రాజ్, శంకర్, నంద్య, అనిల్, జగన్, లక్ష్మీ, శంకర్, ఆనంద్‌రెడ్డి, జోగు వీరయ్య, జి.లక్ష్మయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.



కరీం కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న విప్ మహేందర్‌రెడ్డి

మృతుడి కుటుంబానికి చీఫ్ విప్ పరామర్శ

తాండూరు రూరల్, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతిచెందిన దస్తగిరిపేట్‌కు చెందిన తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భగవాన్ కరీం కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. మహేందర్‌రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు కరణం పురుషోత్తంరావు, పరిమళ, రవీందర్, రాజు, సలీం, బీదర్ రాజశేఖర్ ఉన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యేలు పర్ణిక, మనోహర్‌రెడ్డి

'ఆదర్శ' దంపతులకు ప్రోత్సాహకం అందజేత

పెద్దేముల్, జూలై 12(ఆంధ్రజ్యోతి): కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు ప్రభుత్వం ప్రోత్సాహకం కింద రూ.2.5లక్షలు మంజూరు చేసింది. నాగులపల్లికి చెందిన హరిజన తుల్జారాం, చెంగోల్‌కు చెందిన గాయత్రి రెండేళ్ల కింద కులాంతర వివాహం చేసుకున్నారు. వారికి ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం మంజూరవడంతో తాండూరు క్యాంప్ కార్యాలయంలో నారాయణపేట్, తాండూరు ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డిలు చెక్కును అందజేశారు.



మున్సిపల్ సిబ్బందికి వినతిపత్రం ఇస్తున్న కాలనీ వాసులు

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

పరిగి, జూలై 12(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు బీసీకాలనీలో తాగునీటి బోరు రిపేర్ చేయించాలని కాలనీవాసులు శనివారం మున్సిపల్ సిబ్బందికి వినతిపత్రం ఇచ్చారు. తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అధికారులు సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్లామరస్.. గ్లాంప్ ఇన్ వ్యాలీ!

(ఐదో పేజీ తరువాయి)

వ్యాలీ హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారి పక్కనే ఉంది. దేశంలోనే ఇది రెండోది. ఒకటి కేరళలో ఉండగా, మరొకటి తిర్మలాపూర్‌లో ఉంది. హైదరాబాద్‌కు చెందిన రిషిక్‌రెడ్డి అనే యువకుడు నాలుగేళ్ల క్రితం దీన్ని ఏర్పాటు చేశారు.

అన్ని వసతులతో..

ఇక్కడ ప్రకృతి అందాలను వీక్షించేందుకు వ్యూ పాయింట్లను కూడా ఏర్పాటు చేశారు. ఈ గ్లాంప్ ఇన్‌లో బెడ్ రూం, వాష్ రూం, కిచెన్, కుర్చీలు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఫ్యామిలీతో వచ్చిన వారికి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. చిన్న పిల్లలకు జంపింగ్ ఆట వస్తువులు, స్విమ్మింగ్ పూల్, చలికాలంలో మంటలు వేసుకునేందుకు అవసరమైన హంగులతో కూడిన సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడికి వచ్చే వారికి వారికి భోజనానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఇక్కడ ఆంధ్ర, తెలంగాణకు సంబంధించిన వంటకాలు రుచిచూసే ఏర్పాట్లు చేశారు. కాగా, ఈ గ్లాంప్ ఇన్ వ్యాలీకి సెలబ్రిటీల తాకిడి రోజురోజుకూ



పెరుగుతోంది. సినీ హీరో నాగ చైతన్య, దర్శకులు, క్యారెక్టర్ ఆర్టిస్టులు ఇక్కడికి వెకేషన్‌కు వస్తుంటారు.

గ్లాంప్ ఇన్ వ్యాలీ నా కల



గ్లాంప్ ఇన్ వ్యాలీ నిర్మాణాలు నా కల. పర్యాటకులు, సెలబ్రిటీలు సేద తీరేందుకు చాలా మంది ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. అలాంటి గ్లాంప్ ఇన్ వ్యాలీ మన రాష్ట్రంలోనే ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఈ నిర్మాణాలు చేపట్టాం. తిర్మలాపూర్ అటవీ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. అందుకే ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నాం. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి పర్యాటకులు వస్తుంటారు. ఈ మధ్య సినీ ప్రముఖులు కూడా అధిక సంఖ్యలో వస్తున్నారు.

- రిషిక్‌రెడ్డి, ఎండీ, గ్లాంప్ ఇన్ వ్యాలీ

వాడుతున్న మొలకలు

- వర్షాల్లేక చేలల్లో నిలిచిన ఎదుగుదల
- వానల కోసం రైతుల ఎదురుచూపు
- వేసిన పంటలు ఉంటాయో.. పోతాయోనని ఆందోళన

చేవెళ్ల, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఈ వానాకాలంలో ఇప్పటి వరకు భారీ వర్షాలేమీ కురవలేదు. చిన్నపాటి వానలకు విత్తుకున్న పంటల మొలక శాతం తగ్గింది. వచ్చిన మొలకలూ వాడుతున్నాయి. భూమి రెండు ఫీట్ల లోతు కూడా నానలేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైతే వర్షాభావ పరిస్థితే ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆశగా మేఘాల వంక చూస్తున్నారు. చేవెళ్ల డివిజన్‌లో పత్తి, మొక్కజొన్న, కంది, కూరగాయ పంటల సాగు అనుకున్నంత చేయలేదు. 82,649 ఎకరాల్లో సాగు చేశారని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. డివిజన్‌లో పత్తి తర్వాత మొక్కజొన్న, కంది ఎక్కువ వేస్తారు. కూరగాయ పంటలకు సైతం ప్రాధాన్యం ఇస్తారు. జూన్ 29, 30 తేదీల్లోనే వర్షం కురిసింది. జూలై మొదటి వారంలో కురిసిన రెండు వర్షాలు మొలకలకు ప్రాణం పోశాయి. ఇక అప్పటి నుంచి ఎండలే కాస్తుండడంతో ఇది ఎండాకాలమా? వానకాలమా? అని రైతులు దిగులు చెందుతున్నారు. పత్తి రైతులు ఎకరానికి రూ.20వేల నుంచి 25వేల ఖర్చు చేశారు. ఈ పంట 31,220 ఎకరాల్లో సాగుచేశారు. మే చివర, జూన్ మొదటి వారంలో



చేవెళ్లలోని ఓ పొలంలో వాడిపోయిన పత్తి మొలకలు

ఎక్కువ మంది పత్తి విత్తుకున్నారు. ఆ తర్వాత 15 నుంచి 20రోజులు వర్షాల్లేక మొలక శాతం బాగా పడిపోయింది. వేడికి మొలక భూమిలోనే ఎండింది. జూలై మొదట్లో కురిసిన చిన్నపాటి వానలకు మొలకలు రాని చోట్ల మరోసారి విత్తనం నాటారు. దీంతో రైతులకు పెట్టుబడి ఖర్చు మరింత పెరిగింది. పత్తి విత్తుకునేందుకు జూలై మూడో వారం వరకు అనువుగా ఉంటుందని, ఆ తర్వాత వానలు పడినా రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

రెండుమూడు రోజుల్లో వాన కురవకుంటే...

ఈ ఏడాది మే నెల చివరలోనే రుతుపవనాల ఆగమనంతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని రైతులు సంతోషించారు. విత్తనాలు వేసుకున్న తరువాత వర్షాలు కురవక మొలకలు వాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండుమూడు రోజుల్లో చిన్నపాటి వానైనా కురవకుంటే మొక్కలు ఎండిపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూమిపై పస్క లేక పశువులకు మేత కూడా కరువయ్యే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానలు పడాలని ఆలయాల్లో విగ్రహాలకు జలాభిషేకాలు, కప్పకావడి, గ్రామ దేవతలకు పూజలు చేస్తున్నారు.

ముందు మురిపించి..



ఈ ఏడాది వానాకాలం ముందే ప్రారంభమైందని సంతోషంతో పంటలు వేస్తే పది రోజులుగా వర్షాల్లేక మొలకలు మాడుతున్నాయి. పత్తి మొలకల ఎదుగుదల మూడాకుల వద్దే నిలిచింది. సరిగ్గా వానలు పడితే ఇప్పటికే పత్తికి ఒకసారి రసాయన ఎరువు వేసే వాళ్లం. వాన కోసం ఎదురు చూస్తున్నాం. వర్షాభావంతో పంట దిగుబడి భారీగా పడిపోతుంది.

- జనార్దన్, రైతు, మీర్జాగూడ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో అనిల్

సీఎంను కలిసిన తాండూరు కాంగ్రెస్ నాయకుడు

తాండూరు రూరల్, జూలై 12(ఆంధ్రజ్యోతి):వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు పనిచేసేలా ప్రతి కార్యకర్తను చైతన్యపర్చాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుపాకుల అనిల్.. సీఎంను హైదరాబాద్‌లో కలిశారు. ఆయనతో సీఎం మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు తప్పక ఉంటుందన్నారు. సీఎంను కలిసిన వారిలో కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డి సీను, తదితరులు ఉన్నారు.

బీసీలకు పెరగనున్న పదవులు!

- 42శాతం రిజర్వేషన్లతో అందివచ్చే అవకాశం
- కుల గణనే ప్రామాణికం



తాండూరు, జూలై 12(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీంతో స్థానిక సంస్థల్లో బీసీ ప్రజా ప్రతినిధుల సంఖ్య భారీగా పెరగనుంది. ఇది అన్ని పార్టీల బీసీ నాయకులకు కలిసొచ్చే అవకాశం. ఎన్నికల నోటిఫికేషన్ రావడమే తరువాయి.. పోటీకి రెడీ కావాలని బీసీ వర్గాల నాయకులు ఉవ్విళ్లూరుతున్నారు. గత గురువారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాకే ఎన్నికలకు వెళ్లామని ప్రభుత్వం నిర్ణయించింది. పెరిగే బీసీ రిజర్వేషన్లతో పార్టీల్లోనూ టికెట్ల కోసం పోటీ తక్కువగా ఉండే ఆస్కారం ఉంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ పదవుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుకు అనుకూలంగా ఉంది. బీసీ కోటాలో ఎంపీటీసీ, జెడ్పీటీ స్థానాల సంఖ్య పెరిగే చాన్స్ ఉంది. ఈ మేరకు ఓసీ వర్గాల నాయకులకు అవకాశాలు తగ్గుతాయి. తాండూరు నియోజకవర్గంలో బీసీ జనాభా ఎక్కువగా ఉంది. నియోజకవర్గంలో 143 ఎంపీటీసీ స్థానాలు, నాలుగు జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. వాటిల్లో 42శాతం రిజర్వేషన్లు అమలైతే 61 ఎంపీటీసీ స్థానాలు, రెండు జెడ్పీటీసీ స్థానాలు బీసీలకు దక్కనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ కోసం అన్ని రాజకీయ పార్టీలు బలమైన బీసీ లీడర్లను గుర్తించే పని నిమగ్నమయ్యారు.



విలేకరుల సమావేశంలో పాండుయాదవ్, నాయకులు

రిజర్వేషన్ పేరుతో బీసీలకు మోసం

మహేశ్వరం, జూలై 12(ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేసన్ పేరుతో మోసానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రకు తెరలేపిందని, ఎన్నికల్లో లబ్ధిపొందేందుకే చట్టబద్ధత లేని రిజర్వేషన్ విధానంతో డ్రామా ఆడుతోందని, ప్రభుత్వాన్ని బీసీలు నమ్మొద్దని మహేశ్వరం ప్యాక్స్ చైర్మన్ మంచె పాండుయాదవ్ అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. 42శాతం రిజర్వేషన్లపై జీవో జారీ చేయాలని, కేవలం పార్టీ పరంగా ప్రకటిస్తూ మోసం చేస్తున్నారన్నారు. 42శాతం రిజర్వేషన్లు అమలుకావాలంటే పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం తప్పనిసరి అన్నారు. అలా కాకుండా రాష్ట్రమే సొంతంగా అమలుచేస్తే కోర్టుల్లో అది నిలవదన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లు కూడా చట్టబద్ధతపై మాట్లాడకుండా బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని అనడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ మోసాలను బీసీ వర్గాల మేధావులు, నాయకులు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ ఎన్ని ఎత్తులు వేసినా ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే విజయం అన్నారు. సమావేశంలో బీసీ నాయకులు అంబయ్యయాదవ్, మనోహర్, బాలయ్య, నవీన్, లింగం, ప్రభాకర్, రమేష్, దేవవరం, వెంకటేష్ పాల్గొన్నారు.

టీకాలపై విద్యార్థులకు అవగాహన

తాండూరు రూరల్, జూలై 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని గౌతాపూర్ పాఠశాలను శనివారం బెల్కటూర్ సబ్ సెంటర్ ఏఎన్‌ఎం పుష్ప సందర్శించారు. విద్యార్థులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏయే వయస్సుల్లో పిల్లలు ఏ టీకా వేసుకోవాలో విడమర్చారు. అనంతరం గ్రామంలో బాలింతలకు ఇవ్వాల్సిన పోషణపై అవగాహన కల్పించారు. 6 నెలలు దాటిన శిశువులకు తల్లిపాలకు అదనంగా పోషకాహారాన్ని అందించాలని తెలిపారు. అంగన్‌వాడీల్లో ఇచ్చే బాలామృతం పిల్లలకు బలవర్ధకం అని, అవగాహన లేక దానికి సరిగ్గా వినియోగించడం లేదని చెప్పారు. అరటి పండు, ఉగ్గు, రాగిజావ, మిల్లెట్ల ఉగ్గు తయారీపై బాలింతలు, మహిళలకు వివరించారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏఎన్‌ఎం

మొక్కలను సంరక్షిస్తేనే మానవాళి మనుగడ

కడ్తాల్, జూలై 12(ఆంధ్రజ్యోతి): అడవుల సంరక్షణ, వృక్ష సంపద పెంపునకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని అఖిలాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షుడు పరమాత్మ గిరిస్వామి అన్నారు. మొక్కలను భారీగా నాటి అవి వృక్షాలుగా మారేంత వరకు సంరక్షిస్తేనే మానవాళి మనుగడ, వాతావరణ సమతుల్యత సాధ్యం అని చెప్పారు. కడ్తాలలోని హనుమాన్ ఘాట్ వద్ద శనివారం వేదపండితులు మెల్లూరి వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిస్వామి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు లీలాలక్ష్మారెడ్డి, సీఐ గంగాధర్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హనుమాన్ ఆలయ ప్రాంగణంలో వివిధ పండ్లు, పూల మొక్కలను నాటారు. ప్రతి ఆలయం మొక్కలను నాటి సంరక్షించాలని అన్నారు. భావితరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతీ పౌరుడు మొక్కలు నాటాలని స్వామిజీ సూచించారు. దైవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని కోరారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ చేపడుతున్న సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను పరమాత్మగిరి స్వామి అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేఖర్, నాయకులు జంగారెడ్డి, రాములు, గంజి అంజయ్య, బాచిరెడ్డి మల్లారెడ్డి, భిక్షపతి, మల్లయ్య, వెంకటేశ్, రఘుపతి రెడ్డి, జంగయ్య, అర్చకుడు శ్రీమన్నారాయణ, వెంకటేశ్వరశర్మ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న పరమాత్మగిరి స్వామి, వెంకటేశ్వరశర్మ, లీలాలక్ష్మారెడ్డి

కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు తగదు

తలకొండపల్లి, జూలై 12(ఆంధ్రజ్యోతి):పంచాయతీ ట్రాక్టర్‌కు డీజిల్ కోసం బీఆర్‌ఎస్ చేపట్టిన భిక్షాటనతో సంబంధం లేని పంచాయతీ కార్యదర్శి అనితను సస్పెండ్ చేయడం తగదని బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు వెంకటయ్య, కృష్ణయ్య అన్నారు. గట్టిప్పలపల్లి పంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్ నిర్వహణకు డబ్బుల్లేక ట్రాక్టర్ తాళం చెవిలను ఎంపీడీవోకు ఇచ్చారన్న సమాచారంతో.. తామే ట్రాక్టర్ నిర్వాహణ డబ్బులకు భిక్షాటన చేశామని గట్టిప్పలపల్లిలో శనివారం మాట్లాడుతూ చెప్పారు. తాము పార్టీ పరంగా చేసిన కార్యక్రమానికి ఉద్యోగినిని బాధ్యురాలిగా చేయడం ప్రభుత్వ కక్షసాధింపు చర్యే అన్నారు. కార్యదర్శిపై సస్పెన్షన్‌ను ఎత్తివేయాలన్నారు. నాయకులు జంగయ్య, శరత్‌చంద్రశర్మ, కృష్ణయ్య, రవీందర్, నర్సింహ, పురుషోత్తం, విజేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటయ్య



రాంచందర్‌రావు, మాధవ్‌లతో శ్రీవర్ధన్‌రెడ్డి

బీజేపీలో నూతనోత్సాహం

షాద్‌నగర్ అర్బన్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుల ఎన్నికతో తెలుగు రాష్ట్రాల్లో బీజేపీకి కొత్త ఉత్సాహం నెలకొందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు, ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్‌లను శనివారం హైదరాబాద్‌లో శ్రీవర్ధన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీవీపీలో కలిసి పనిచేసిన ఇద్దరు నాయకులు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికవడం ఎంతో సంతోషంగా ఉందని, తెలుగు రాష్ట్రాల కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొందని అన్నారు. వారు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తూ ఎన్నో కష్టాలను అనుభవించిన ఇద్దరు నాయకుల వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ బలోపేతమై అధికారాన్ని కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రఘునందన్‌కు పరామర్శ



షాద్‌నగర్ అర్బన్, జూలై 12(ఆంధ్రజ్యోతి): కాలుకు శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎంపీ రఘునందన్‌రావును సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు చెంది మహేందర్‌రెడ్డి శనివారం ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ప్రజా సమస్యలపై నిత్యం గళమెత్తి, వాటి పరిష్కారం కోసం పోరాడుతున్న రఘునందన్ త్వరగా కోలుకుంటారని మహేందర్‌రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

చిత్రకారులను ఆదుకోవాలి

ఆమనగల్లు, జూలై 12(ఆంధ్రజ్యోతి): సకల కళాకారుల్లో ఒకరైన చిత్రకారులను రాష్ట్ర ప్రభుత్వం కళాకారులుగా గుర్తించి చేయూతనందించాలని తెలంగాణ చిత్రకళాకారుల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రూపం వెంకటరెడ్డి కోరారు. స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో, ప్రభుత్వ పథకాల ప్రచారంలో చిత్రకారులు తమవంతు పాత్ర నిర్వహిస్తున్నారని అన్నారు. ఆమనగల్లు పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ ఫ్లెక్సీల రాకతో చిత్రకళాకారులకు ఉపాధి కరువైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే అన్ని ప్రచార కార్యక్రమాల టెండర్లు నేరుగా చిత్రకారులకు ఇచ్చి ఉపాధి చూపాలన్నారు. చిత్రకారుడి నుంచి సీఎంగా బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించిన సీఎం రేవంత్‌రెడ్డి.. రాష్ట్రంలో చిత్రకారులకు తోడ్పాటునందించి ఆదుకోవాలని వెంకటరెడ్డి కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసంలో చిత్రకారులకు పెద్దపీట వేయాలన్నారు. సమావేశంలో చిత్రకారుల అసోసియేషన్ సభ్యులు కొండల్, లింగంగౌడ్, గోపి, యాదయ్య, మల్లేశ్, లోకేశ్, రామకృష్ణ, మహేశ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

కందుకూరు, జూలై 12(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్లకొమ్మలను తొలగిస్తున్న క్రమంలో నేడు(ఆదివారం) నేదునూరు సబ్‌స్టేషన్ పరిధిలోని నేదునూరుటౌన్, మాన్యగూడ, బాచుపల్లి ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వర కు.. మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

దివ్యాంగులకు పరికరాలు అందించాలి

ఆమనగల్లు, జూలై 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చే పరికరాలను అందించాలని జిల్లా దివ్యాంగుల సంఘం నాయకులు కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని దివ్యాంగులకు కాకుండా వేరే జిల్లాలకు చెందిన దివ్యాంగులకు పరికరాలు అందేస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్, మండలాధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి గణేశ్, నాయకులు బిక్కు, సాయికృష్ణ, ముత్యాలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దివ్యాంగుల సంఘం నాయకులు

హామీల అమలుకు కొట్లాడాల్సిందే!

(ఐదో పేజీ తరువాయి)

మారుస్తున్నారని విమర్శించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం జిల్లాల్లో ఉన్న ప్రాజెక్టులను 90శాతం పూర్తి చేస్తే.. మిగిలిన 10శాతం పనులను కూడా రేవంత్ సర్కార్ పూర్తి చేయడం లేదని ఆరోపించారు. మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ఇప్పటికీ చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించలేదన్నారు. ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ కార్యకర్తలకే లబ్ధి చేకూరుస్తున్నారని ఆరోపించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే హామీలు అమలవుతాయన్నారు. అడగంది అమ్మకూడా అన్నం పెట్టదన్న చందంగా సమస్యల పరిష్కారం, హామీల అమలు కోసం కొట్లాడాలని కవిత పిలుపునిచ్చారు.

కవితకు ఘన స్వాగతం..

కేశంపేట మండల పర్యటనకు వచ్చిన కల్వకుంట్ల కవితకు తెలంగాణ జాగృతి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గ్రామానికి చేరుకోగానే బాణాసంచా పేల్చి, డప్పు వాయిద్యాల మధ్య గ్రామంలోకి ఆహ్వానించారు. ఆమెపై పూలవర్షం కురిపిస్తూ సమావేశ స్థలానికి తీసుకపోయారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కవిత నివాళులర్పించారు. అంతకు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కవిత

ముందు వేములనర్వ గ్రామంలో జాగృతి కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమం ప్యాక్స్ ఛైర్మన్ జగదీశ్వర్ గౌడ్, జాగృతి రాష్ట్ర నాయకులు సీమల రమేష్ కురుమ, జాగృతి విద్యార్థి విభాగం అధ్యక్షులు రాము యాదవ్, సంపత్ గౌడ్, ఆలకుంట హరి, రూప్‌సింగ్, సదానంద్, యాదగిరి, గీత, లలిత, వడ్యాల అనురాధ, లక్ష్మమ్మ, రమేష్ గౌడ్, రమేష్ యాదవ్, సీమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కవిత వెంట కానరాని బీఆర్‌ఎస్ నేతలు

కేసీఆర్ తనయురాలు కవిత కేశంపేట మండల పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆమె వెంట బీఆర్‌ఎస్ నేతలు ఎవరూ కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సొంత మండలంలో కవిత పర్యటనకు వచ్చిన సందర్భంగా బీఆర్‌ఎస్ బడా నేతలు ఎవరు స్వాగతం పలుకలేదు. దీంతో కవితను ఆ పార్టీ దూరం పెట్టిందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల హరీశ్‌రావు ఓ నాయకుడి కుటుంబానికి పరామర్శించడానికి వచ్చిన హరీశ్‌రావును మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి తదితర బీఆర్‌ఎస్ నేతలు స్వాగతం పలికారు. కానీ కేశంపేట మండలానికి వచ్చిన కవితకు షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన అగ్రనేతలు ఎవరూ స్వాగతించలేదు. కేసీఆర్ కుటుంబంలో నెలకొన్న కలహాల కారణంగానే ఆమెను పట్టించుకోలేదన్న గుసగుసలు వినపడుతున్నాయి. కవిత పర్యటనలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొనవద్దని సంకేతాలు అధిష్ఠానం పంపిందన్న వార్తలు కూడా గుప్పుమంటున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోవడం బీఆర్‌ఎస్ పార్టీకి పెద్దదెబ్బ పడటం ఖాయమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

'ఇందిరమ్మ'కు ఇసుక కష్టాలు!

(ఐదో పేజీ తరువాయి)

వాగులు ఉన్నా అక్కడ ఇసుక దొరకడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అబ్దుల్లాపూర్‌మెట్, ఆదిభట్లలో ఏర్పాటు చేసి ఇసుక బజార్ల నుంచి తీసుకెళ్లేందుకు రవాణా చార్జీలు భారంగా మారాయి. దీంతో స్థానిక వ్యాపారుల వద్దే ఇసుకను కొనుగోలు చేస్తున్నారు. ఇదే అదనుగా భావించిన వ్యాపారులు ఇసుక ధరను అమాంతం పెంచి అమ్ముతుండటంతో లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతేకాకుండా స్టీలు, సిమెంట్, ఇటుక, గ్రానైట్ ధరలు కూడా పెరగడంతో ఇళ్ల నిర్మాణాలకు అడ్డంకిగా మారుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం రూ. 5 లక్షలు చెల్లిస్తున్నప్పటికీ అవి ఏ మూలకు సరిపోవడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ఇంతకు రెట్టింపు స్థాయిలో ఖర్చు పెట్టాల్సి రావడంతో ఇళ్లు కట్టుకుంటున్నామనే సంతోషం లేకుండా పోయిందంటున్నారు. ఎందుకన్నా ఇంటి నిర్మాణం మొదలు పెట్టామా అని బాధ పడుతున్నారు.

రంగారెడ్డి జిల్లాకు 17,440 ఇళ్లను కేటాయించారు. ఇందులో బేస్‌మెంట్ లెవల్‌కు 919 ఇళ్ల నిర్మాణం జరిగింది. 1,675 ఇళ్లు బేస్‌మెంట్ కంప్లీట్ అయ్యాయి. స్లాబ్ లెవల్‌కు 35ఇళ్లు రాగా, గ్రౌండింగ్ దశలో 10,727 ఇళ్లు ఉన్నాయి. ఇంకా నిర్మాణ పనులు ప్రారంభించని ఇళ్లు 6,713 వరకు ఉన్నాయి. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఫరూఖ్‌నగర్, కొందుర్గు, కేశంపేట, కొత్తూరు, నందిగామ, చౌదరిగూడ మండలాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఆయా మండలాల్లో ఉన్న వాగులు, వంకలు ఒట్టి పోవడంతో పొరుగున ఉన్న మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఇసుకను కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నట్లు లబ్ధిదారులు చెబుతున్నారు. చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ మండలాల్లోని ఇందిరమ్మ లబ్ధిదారులు సమీపంలోని ఈసీ, మూసీ వాగుల్లో నుంచి ఇసుక తెచ్చుకునేందుకు పర్మిట్లు ఇస్తున్నా నిరాసక్తత చూపిస్తున్నారు. వాగుల్లోని ఇసుక మట్టి ఎక్కువగా వస్తుండటంతో ప్రైవేట్ వ్యాపారుల వద్ద కొనుగోలు చేస్తున్నారు. కాళేశ్వరం ఇసుక టన్నుకు రూ.2,100 చొప్పున చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు కూడా ఇదే అదునుగా చూసుకొని ఇసుక కృత్రిమ కొరత సృష్టిస్తూ టన్ను రూ.2200కు విక్రయిస్తున్నారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో వాగులు వంకలు లేకపోవడంతో ప్రభుత్వం అబ్దుల్లాపూర్‌మెట్, ఆదిభట్లలో ఇసుక బజార్లను ఏర్పాటు చేసింది. ఇక్కడికి కాళేశ్వరం, కరీంనగర్ నుంచి తీసుకువస్తున్నారు. టన్ను దొడ్డురకం ఇసుకకు రూ.1600, సన్నరకం ఇసుక రూ.1800 విక్రయిస్తున్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి ఆదిభట్ల, అబ్దుల్లాపూర్‌మెట్‌కు వచ్చి ఇసుక తీసుకుపోవడం లబ్ధిదారులకు భారంగా మారింది. రవాణా చార్జీలు తడిసి మోపడవుతున్నాయి. దీంతో స్థానికంగానే అధిక ధరకు ఇసుక కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోతున్నారు. కొందరు ఇసుక ఖర్చును భరించలేనివారు డస్ట్‌ను ఉపయోగిస్తున్నారు. బేస్‌మెంట్ లెవల్లో నాణ్యత పాటించకుంటే భవిష్యత్తులో ఇళ్లకు ప్రమాదం ఏర్పడే అవకాశాలు ఉంటాయని గృహ నిర్మాణ మేస్త్రీలు అభిప్రాయపడుతున్నారు. బేస్‌మెంట్ నిర్మాణానికి అవసరమైన గ్రానైట్ ధర కూడా పెరిగింది. గతంలో రాయి ధర రూ.20 ఉండగా, ప్రస్తుతం రూ.23 నుంచి రూ.25 వరకు విక్రయిస్తున్నారు.

సక్రమంగా బిల్లుల చెల్లింపులు

ఇందిరమ్మ ఇళ్లకు బిల్లుల చెల్లింపు సక్రమంగానే జరుగుతుంది. బేస్‌మెంట్ లెవల్ మొదలు కొని స్లాబ్ నిర్మాణాల వరకు నిర్మాణాలు జరిపిన లబ్ధిదారులకు ప్రతీ సోమవారం ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది. ఇప్పటి వరకు 300 ఇళ్లకు పైగానే పేమెంట్ పూర్తయింది. కానీ సర్కార్ ఇచ్చే డబ్బు ఇసుక కొనుగోలుకు కూడా సరిపోవడం లేదని కొందరు వాపోతున్నారు.

ఇసుక పర్మిట్లు జారీ చేస్తున్న అధికారులు

వాగు సమీపంలో ఉన్న గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం రెవెన్యూ అధికారులు పర్మిట్లు ఇస్తున్నారు. కానీ, వాటిల్లో ఇసుక లభించడం లేదు. ఇసుక ఉన్నచోట మట్టి ఎక్కువగా ఉందంటున్నారు. కాగా, మట్టి ఉంటే గోడలకు పగుళ్లువస్తాయని మేస్త్రీలు చెబుతుండటంతో వాగులోని ఇసుకను తెచ్చుకునేందుకు ఇంటి నిర్మాణదారులు ఇష్టపడటం లేదు.

బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేస్తున్నాం



వాగుల్లో ఇసుక లభ్యత లేకపోవడంతో బహిరంగ మార్కెట్లో అధిక ధరల చెల్లించి కొనుగోలు చేస్తున్నాం. ఇది మాకు భారంగా మారుతోంది. ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలి. ప్రభుత్వం ఇచ్చే డబ్బుల్లో సగం ఇసుకకే సరిపోతాయి.

- ఇస్నాతి స్వరూప, హాజీపల్లి గ్రామం



యాచారం : సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

మహేశ్వరం, జూలై 12 (ఆంధ్రజ్యోతి): సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమౌతుందన్న విషయాన్ని నాడు మర్రి చెన్నారెడ్డి, నేడు సీఎం రేవంత్‌రెడ్డిలు నిరూపించారని, వారి నిర్ణయం కాంగ్రెస్ అభిమతం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలతో పాటే ప్రత్యేకంగా బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేశారన్నారు. 42 శాతం రిజర్వేషన్ల అమలును జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యపు ఆరోపనలను ప్రజలు పట్టించుకోరని, బీసీ వర్గాలు ప్రతిపక్షాల ఆరోపణలను అస్సలు నమ్మకూడదన్నారు.

షాద్‌నగర్ అర్బన్ : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో చేపట్టిన ఉద్యమ ఫలితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు పెరిగాయని బీసీ సేన నాయకులు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేయడంతో బీసీ సేన షాద్‌నగర్ తాలుకా అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ ఆఫీసు ఎదుట గల మహాత్మ జ్యోతిరావుఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రిజర్వేషన్ ఫలాలు అందే వరకు బీసీలు కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు. బాస వరలక్ష్మి, జూపల్లి చంద్రశేఖర్, పాలాది శ్రీనివాస్, టి. శంకర్, జె. చందులాల్, భూషన్, ఎం. రవి, భాగ్యలక్ష్మీ, జలజ, స్రవంతి, సౌజన్య, మమత, వసంత, రవి, రాజు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్ అర్బన్ : పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సేన నాయకులు

శంషాబాద్ : బీసీలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కోసం నిర్ణయించడం చరిత్రలో నిలిచిపోతుందని పీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు జె.నరేందర్ అన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్, పట్టణాధ్యక్షుడు పి.సంజయ్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డీసీసీ స్పోక్స్‌పర్సన్ మైలారం సులోచన పాల్గొని మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ నిర్ణయంతో కాంగ్రెస్ చరిత్ర సృష్టిస్తుందన్నారు. రేవంత్‌రెడ్డితో పాటు మంత్రి వర్గానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శంషాబాద్ : అంబేడ్కర్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

యాచారం : రాష్ట్రంలో బీసీలకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచడం కాంగ్రెస్ పార్టీకున్న అభిమానానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మస్కు నర్సింహ, మాజీ ఎంపీపీ ఆర్.వెంకటేశ్వర్లు అన్నారు. ఈమేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్ర హం ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మె ల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మాజీ వైస్ ఎంపీపీ జి. రామకృష్ణయాదవ్, వి.తిరుమలేష్, జయప్రకాశ్, కొర్ర అర విండ్‌నాయక్, ఏఎంసీ డైరెక్టర్ ఎండీ అక్బర్, మోటే శ్రీశైలం, చీర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని, భవిష్యత్‌లో సామాజిక విప్లవానికి నాంది పలుకుతుందని కల్వకుర్తి జేఏసీ ఛైర్మన్ సదానందం గౌడ్, ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు బోళ్ల యాదగిరిలు అన్నారు. ప్రత్యేక ఆర్డినెన్స్‌తో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం ద్వారా తెలంగాణ ప్రాంతంలో బీసీలు రాజకీయంగా రాణించడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

తలకొండపల్లి : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు బోళ్ల యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం : సీఐ



సీఐ గంగాధర్‌కు సీసీ కెమెరాలు అందజేస్తున్న పాస్టర్లు

కడ్తాల్, జూలై 12(ఆంధ్రజ్యోతి): సీసీ కెమెరాలు నేర నియంత్రణకు దోహదపడుతాయని కడ్తాల సీఐ గంగాధర్ తెలిపారు. కడ్తాల మండలం కేంద్రంలోని అడోనైడ్ కృపా ప్రార్థన మందిరం పాస్టర్స్, సభ్యులు చర్చి ఎదుట సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకువచ్చారు. సీసీ కెమెరాలను కొనుగోలు చేసి సీఐ గంగాధర్, ఎస్సై చంద్రశేఖర్‌లకు అందజేశారు. చర్చి వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు తోడ్పాటునందించిన చర్చి పాస్టర్స్ డేవిడ్, యోబు, ప్రసాద్, సభ్యులను సీఐ అభినందించారు. అన్ని ఆలయాలు, ప్రార్థన స్థలాలు, పట్టణ, గ్రామాల ప్రదాన కూడళ్లు, దుకాల ఎదుట సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీఐ గంగాధర్ సూచించారు. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చేవెళ్ల, జూలై 12(ఆంధ్రజ్యోతి): పూర్వవిద్యార్థుల అపురూప సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1995-96 సంవత్సరంలో పదో తరగతి బ్యాచ్ విద్యార్థులంతా శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఓ గార్డెన్‌లో కలిశారు. ఈమేరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్వవిద్యార్థులు సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా వారికి పాఠా లు బోధించిన ఉపాధ్యాయుడు జీవన్‌ను సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

మరొకరికి తీవ్ర గాయాలు

కందుకూరు, జూలై 12(ఆంధ్రజ్యోతి): టీవీఎస్ లూనాను బోర్వెల్ వాహనం ఢీకొట్టిన ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరికి తీవ్రగాయాలైన సంఘటన శనివారం ఉదయం కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులకు ఇచ్చిన సమాచారం మేరకు.. మండలంలోని బండమీద గూడూరు గ్రామానికి చెందిన గోల్కొండ జంగయ్య(57) జైత్వారంలో ఉన్న తన మరదలు లక్ష్మమ్మను టీవీఎస్ లూనాపై ఎక్కించుకొని బండమీద గూడూరుకు వస్తున్నాడు. ఈక్రమంలో కొత్తగూడ గ్రామ సమీపంలో ఉన్న మద్దుల శ్రీకాంత్‌రెడ్డి పౌల్ట్రీఫాం దగ్గర కొత్తగూడ నుంచి జైత్వారం వైపు వస్తున్న బోర్వెల్ వాహనం లూనాను బలంగా ఢీకొట్టింది. దాంతో జంగయ్య తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. లక్ష్మమ్మకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఆమెను 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు స్థానికులు, బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ సీతారాం ఆధ్వర్యంలో ఎస్సై పరమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అదృశ్యమైన తల్లి, ఇద్దరు పిల్లలు క్షేమం

కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు



మహబూబ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో తల్లి, పిల్లలు

కేశంపేట, జూలై 12(ఆంధ్రజ్యోతి): కేశంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో అదృశ్యమైన తల్లి, ఇద్దరు పిల్లలు మహబూబ్‌నగర్‌లో ప్రత్యక్షమయ్యారు. సీఐ నరహరి, ఎస్సై రాజ్‌కుమార్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం దోనూర్‌కు చెందిన శివలింగం తన భార్య దీపిక, ఇద్దరు పిల్లలతో కలిసి కేశంపేట మండలం లేమామిడి శివారులోని కోళ్లఫాంలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈక్రమంలో గత మంగళవారం తన భార్య ఫోన్‌లో ఒకరితోనే మాట్లాడుతుండగా మందలించడంతో ఆమె కోపొద్రిక్తురాలై ఇంట్లో నుంచి ఇద్దరు పిల్లలను వెంటబెట్టుకొని బయటకు వెళ్లిపోయింది. దాంతో భర్త తెలిసిన చోటల్లా వెతికినా ఫలితం లేకపోయింది. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో దీపిక తన ఇద్దరు పిల్లలతో కలిసి మహబూబ్‌నగర్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు శనివారం చేరుకుంది. ఈ మేరకు ఆమెకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.



పాషాను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఆమనగల్లు, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు లయన్స్‌క్లబ్ పీఆర్‌వో పాష సతీమణి షాహిన్ ఆకస్మికంగా మృతిచెందింది. ఆమనగల్లు పట్టణంలో శనివారం మృతదేహాన్ని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎద్మ సత్యం, పీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, అనురాధ పత్యనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షులు జగన్, బీచ్యనాయక్, మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మండ్లీ రాములు, మజీద్ అధ్యక్షులు మాసూమ్, ఖాదర్, గౌస్, లయన్స్‌క్లబ్ జోన్ ఛైర్మన్ లింగయ్య, రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ దామోదర్‌రెడ్డి, అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, కసిరెడ్డి రాంరెడ్డి, యెన్నం ఆసుపత్రి ఛైర్మన్ హరికాంత్‌రెడ్డిలు సందర్శించి నివాళులర్పించారు. పాష, ఆయన కూతుళ్లను పరామర్శించారు. బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు పత్యనాయక్, బాలస్వామి, ఉప్పుల రాములు, సైదులుగౌడ్, సాయిలు, శివకుమార్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణానాయక్, గాజుల శ్రీను, కొండల్ రెడ్డి, పాపిశెట్టి రాము, జోగు వీరయ్య, తదితరులు ఉన్నారు.

పర్యాటక రంగం అభివృద్ధికి తోడ్పాటునందించాలి

కడ్తాల్, జూలై 12(ఆంధ్రజ్యోతి): పర్యాటక రంగం అభివృద్ధికి, పురాతన ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వాలు తోడ్పాటునందించాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. ఆలయాల వద్ద భక్తులకు వసతులు కల్పిం చి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరా రు. కడ్తాల మండలంలో శనివారం విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయాలను సందర్శించి పూజలు చేశారు. బీఆర్‌ఎస్ ప్రారంభించిన పనులు పూర్తిచేసి వినియోగంలోకి తేవాలన్నారు. మాజీ జడ్పీటీసీ విజితా రెడ్డి, పిరమిడ్ ట్రస్ట్ ఛైర్మన్ కోర్పోలు విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎం పీపీ గోవర్ధన్, పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

స్వాధ్యాయ పరివార్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు



కేశవగూడలో విద్యార్థుల నాటిక ప్రదర్శన

షాబాద్, జూలై 12(ఆంధ్రజ్యోతి): స్వాధ్యాయ పరివార్ ఆధ్వర్యంలో కేశవగూడ, లక్ష్మారావుగూడ తదితర గ్రామాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల లఘు నాటిక అందరినీ కట్టిపడేసింది. పరమపూజ్యులు శ్రీ పాండురంగాశాస్త్రి అథవాలే ప్రవచనాలను పలువురు వక్తలు ఈ సందర్భంగా చెప్పారు. వివిధ గ్రామాల స్వాధ్యాయ పరివార్ సభ్యులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చదువుతో పాటు యుద్ధ విద్యలు నేర్చుకోవాలి

షాద్‌నగర్ అర్బన్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు యుద్ధ విద్యలు నేర్చుకోవడం ఎంతో అవసరమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. షాద్‌నగర్ సాయిరాజా కన్వెన్షన్‌లో శనివారం తెలంగాణ రాష్ట్ర పాఠశాలల క్రీడల-కరాటే అసోసియేషన్ 12వ సౌత్ ఇండియా నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరిగాయి. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి విష్ణువర్ధన్‌రెడ్డి హాజరై విజేతలను అభినందించారు. వారికి బెల్టులను ప్రదానం చేసి, జ్ఞాపికలను అందజేశారు. వ్యాపారి బెజ్జుగం రమేష్, బీజేపీ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్‌రెడ్డి, చిట్టెం లక్ష్మీకాంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, కరాటే మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు

